మెదక్ టుడే
శుక్రవారం, 02 జనవరి 2026

# భక్తులతో కిటకిటలాడిన బీరంగూడ గుట్ట భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం.




**అమీన్పూర్ జనవరి 01(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని బీరంగూడ గుట్టపై వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుంచే ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ఆలయంలో జరిగే అభిషేకాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు వెల్లడించారు. అలాగే నియోజకవర్గ ప్రజలకు, జిల్లా ప్రజలకు ఆలయ తరఫున ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కొత్త సంవత్సరంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ధూప దీప నైవేద్యానికి ప్రతినెల 5000 రూపాయలు ఉపసర్పంచ్ మహ్మద్ రఫీ

**- నేను పదవిలో ఉన్నంతకాలం ప్రతినెల 5000 రూపాయలు ఇస్తాను ఉప సర్పంచ్**



**చేగుంట జనవరి 1 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల కేంద్రంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న చేగుంట ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, వారు మాట్లాడుతూ అమ్మవారికి ధూప దీప నైవేద్యానికి 5000 రూపాయలు ఇస్తున్నానన్నారు. మరి అలాగే నేను చేగుంట కు ఉపసర్పంచ్ గా ఉన్నంతకాలం ప్రతినెల ఒకటో తారీకు 5000 రూపాయలు ఇస్తాను అని హామీ ఇచ్చారు. అలాగే చేగుంట గ్రామ ప్రజలు చేగుంట మండల ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు అన్నారు. గుడి చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వేడుకలలో భాగంగా ఈరోజు మన మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ధూప ద్వీప నైవేద్యానికి 5000 రూపాయలు ఇచ్చినందుకు మరి ప్రతినెల ఇస్తానని అన్నందుకు ఉప సర్పంచ్ కి ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చేగుంట ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ మహంకాళి గుడి చైర్మన్ ఉసికె శ్రీనివాస్ ఆలయ పూజారి రాఘవ సోమ సత్యనారాయణ పాల్గొనడం జరిగినది.

# మంత్రి దామోదర రాజనర్సింహకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్‌చెరు: జనవరి 01(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



నూతన సంవత్సర శుభ సందరాన్నీ పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ గారిని పటాన్‌చెరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కాట శ్రీనివాస్ గౌడ్ వ ం ర ా ్య ద ్ వ ్ ా ం ్ ా క ్ ం గా కలిశారు.?హైదరాబాద్‌లోని మంత్రి నివాసం లో జరిగిన ఈ భేటీలో, మంత్రి కి పుష్పగుఛరే అందజేసి హ ృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందరరేగా నియోజకవర్గంలోని పలు అభివ ృద్ధి పనులు మరియు పార్టీ బలోపేతంపై మంత్రి తో కాట శ్రీనివాస్ గౌడ్ చర్చించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మరియు పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని ఈ సందరరేగా మంత్రి దిశానిర్దేశం చేశారు. మంత్రి కూడా కాట శ్రీనివాస్ గౌడ్ కి మరియు పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియ జేస్తూ, రాబోయే కాలంలో నియోజకవర్గ అభివ ృద్ధికి తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో కాట శ్రీనివాస్ గౌడ్ వెంట నియోజకవర్గంలోని పలువురు ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# దుబ్బాక శాసనసభ సభ్యులు కీ.శే.శ్రీ చెరుకు ముత్యం రెడ్డి 80వ జన్మదిన వేడుకలు

**చేగుంట జనవరి 1 మెదక్ టుడే న్యూస్**



చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా ముత్యం రెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ వారి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందరరేగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ మన చేగుంటను అభివ ృద్ధిలో ముందు ఉంచిన మహా నాయకుడు ముత్యం రెడ్డి, మన చేగుంటకు కాలేజ్, మార్కెట్ కమిటీ గోదాములు,ఇల్లు లేని వారికి పట్టాలు ఇలా ఎన్నో మరువలేని జ్ఞాపకాలు చేగుంటలో ఉన్నాయి. ముత్యం రెడ్డి మన గుండెల్లో ఎప్పుడు నివసించే ఉంటారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్,చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్, వడియారం సర్పంచ్ అంకన్నగారి సాయి కుమార్ గౌడ్, చిన్న శివునూరు ఉపసర్పంచ్ బొల్ల ప్రశాంత్, రాంపూర్ ఉపసర్పంచ్ శ్రీశైలం, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మోజమిల్,స్టాలిన్ నర్సింలు, ఫకీర్ నాయక్,సీనియర్ నాయకులు, అయిత పరంజ్యోతి, పుర్ర ఆగం,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మహేష్, యువ నాయకులు స%శీ%ద్రుగు శ్రీకాంత్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు మద్దూరి రాజు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, రాజకుమార్, ప్రతాప్ గౌడ్,పోతంపల్లి ఎండిఅలీ, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నూతనసంవత్సరం సందరరేగా మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మెదక్ లోని వెంకటేశ్వర దేవాలయాన్ని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన ముత్తయ్య కోట సిద్ధిరామేశ్వర ఆలయాన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు




**మెదక్ జనవరి 1 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
నూతన సంవత్సరం సందరరేగా మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస్ రావు మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయాన్ని మరియు ముత్తాయి కోట స్వయంబు శివాలయన్ని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందరరేగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. నూతన సంవత్సరంలో జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, శాంతియుత వాతావరణంలో జీవించాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎస్పీ శ్రీనివాసరావు కి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ పరిసరాలలో భక్తుల సందడి నెలకొనగా, భక్తులు ఎస్పీ ని కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ సిబ్బంది వారి సన్మానించారు అనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేశారు కార్యక్రమంలో సీఐ రాజశేఖర్ రెడ్డి ఎస్సై నరేష్ దేవాలయ కమిటీ సభ్యుడు పెయింటర్ శివ సత్యం తదితరులు పాల్గొన్నార

# తేజ ఎలక్ట్రానిక్స్ అండ్ హోమ్ నీడ్స్ ప్రారంభోత్సవం చేసిన చేగుంట సర్పంచ్

**చేగుంట జనవరి 1 మెదక్ టుడే న్యూస్**



చేగుంట మండలంచేగుంట పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్ లో గల బస్టాండ్ కు దగ్గరగా నూతనంగా వెలసినటువంటి తేజ ఎలక్ట్రానిక్స్ అండ్ హోమ్ నీడ్స్, ప్రోప్రైటర్ కావేటి రాజు యొక్క షాపు ప్రారంభోత్సవానికి చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ లు, యువ నాయకుడు శ్రీకాంత్, ప్రొప్రైటర్ రాజుతో కలిసి షాప్ ని ప్రారంభించినారు. అనంతరం రాజు నూతన సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ కు అలాగే శ్రీకాంత్ లకు శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్, పంచాక్షరి, స్వామి, నరేష్ పాల్గొన్నారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి




**హవేలి ఘనపూర్ మండలం జనవరి 1 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
మెదక్ జిల్లా హవెలిఘనపూర్ గ్రామ ఉప సర్పంచ్ వడ్ల.రాజు జన్మదిన వేడుకలు గురువారం హవెలిఘనపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మండల నాయకులతో కలసి ఉప సర్పంచ్ రాజతో కేక్ కట్ చేయించి తినిపించే జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందరరేగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ పాలకవర్గం మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని సూచించారు. ఇప్పుడు ఉన్నది ప్రతిపక్ష పార్టీలో అయినా రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. నిరంతరం గ్రామంలో తిరుగుతూ సమస్యలు పరిష్కరిస్తూ,గ్రామ అభివ ృద్ధికి క ృషి చేయాలని సర్పంచ్ వార్డు సభ్యులకు సూచించారు. ఇందుకు తమ వంతు సంపూర? సహకారం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు పద్మ దేవేందర్ రెడ్డి గారికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలోహవెలిఘనపూర్, గ్రామ సర్పంచ్ మేకల సాయిలు, వార్డు సభ్యులు లావణ్య, దండు స్వప్న, కమ్మరి ఆంజనేయులు, రాణి, గణపతి,బత్తుల వెంకటేశం, కుర్మ అంజమ్మ, మన్నె శ్రీనివాస్, ఎర్ర దేవయ్య,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజా గౌడ్, నాయకులు కొత్తపల్లి. కిష్టయ్య, రామచంద్రారెడ్డి, కిష్టయ్య, కుర్మ పోచయ్య, లక్ష్మీనారాయణ, మోహన్ గౌడ్,సత్యం గౌడ్,నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సిద్దు, ఎల్లప్ప, అజయ్, వడ్ల. నాగరాజు, నల్ల రాజు, రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ న్యూ ఇయర్ రేవంత్ అన్న

**- సీఎం రేవంత్ రెడ్డికి నీలం మధు నూతన సంవత్సర శుభాకాంక్షలు...**

**పటాన్చెరు జనవరి 01 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**



2026 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పుష్పగుఛరే అందించి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. పటాన్ చెరు ప్రాంతంలో రెండు జిహెచ్ఎంసి సర్కిల్ కార్యలయాలతో పాటు రెండు నూతన పోలీస్ స్టేషన్లను మంజూరు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో డివిజన్ల అభివ ృద్ధితో పాటు నూతన మున్సిపాలిటీలకు నిధులు అందించాలని విజ్ఞప్తి చేశారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో రానున్న మున్సిపల్, స్థానిక ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి అత్యధిక స్థానాలను గెలవాలని నీలం మధుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా అందరం కలిసి కట్టుగా క ృషి చేస్తామని నీలం సీఎంకి తెలిపారు.

